క్లుప్తంగా

సస్యరక్షణ చర్యలు తీసుకోండి

నింద్ర: ఖరీఫ్‌లో వేరుశనగ పంటలకు ఆశించే చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి తులసీరాం తెలిపారు. శనివారం మండలం లోని ఎలకాటూరు గ్రామాల్లో వేరుశనగ పంట లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సస్యరక్షణ తప్ప నిసరిగా పిచికారీ చేయాలని కోరారు. వర్షం పడుతుండడంతో వేరుశనగ పంటకు ఆశించిన పచ్చపురుగు, లద్దెపురుగులను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కలియంబాకంలో పారిశుధ్య పనులు


పిచ్చిమొక్కల తొలగింపు

విజయపురం: మండలంలోని కలియంబాకం గ్రామంలో శనివారం పారిశుధ్య పనులు చేప ట్టారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించారు. ట్రాక్టర్ ద్వారా పేడదిబ్బలను తరలించారు. చేతిపం పు, కొళాయి వద్ద బ్లీచింగ్ చేశారు. నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. మురికి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. అనంతరం పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఇసుక అక్రమ రవాణాపై నిఘా పెట్టాలి


మాట్లాడుతున్న సీఐ హనుమంతప్ప

పాలసముద్రం: మండలంలో ఇసుక అక్రమ రవాణా, నాటు సారా తయారీపై పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా పెట్టాలని సీఐ హనుమంతప్ప తెలిపారు. శనివారం పాలస ముద్రం పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శిం చారు. పోలీస్ సిబ్బందితో ఆయన మాట్లాడుతూ మండలం నుంచి తమిళనా డుకి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు. అందుకే తమిళనాడు సరిహద్దుల్లో రాత్రి సమయంలో ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. నాటు సారా తయారీ, విక్రయం జరగకుం డా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉండాలని, చిన్నచిన్న గొడవలు చేసుకుని కేసులు పెట్టుకోకూడదని సూచించారు. ఎన్నికలు ముగిసిన తరువాత అంతా కలసి కట్టుగా ఉండాలని అవగాహన కల్పించాలని ఆదేశిం చారు. కార్యక్రమంలో ఎస్ఐ భారతి, ఏఎస్ఐ మురుగేష పాల్గొన్నారు.

ఇన్‌లైన్ క్లోరినేషన్‌తో నీటి శుద్ధి


క్లోరినేషన్ సిస్టం పరికరాన్ని అమర్చి నీటిని సరఫరా చేస్తున్న అధికారులు

వెదురుకుప్పం: ఇన్‌లైన్ క్లోరినేషన్ సిస్టం ద్వారా నీటిని శుద్ధి చేసి సరఫరా చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శైలజకుమారి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వెదురుకుప్పం మండల కేంద్రంలో ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందించేం దుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌లైన్ క్లోరినేషన్ సిస్టం పరికరాన్ని అమర్చి నీటిని శుద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కలుషితం లేని తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ శిల్ప సహకారంతో స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. ప్రజలు తీసుకునే తాగునీటి ద్వారా ఎలాంటి దుష్పరిణామాలు ఏర్పడ కూడదన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ ప్రక్రియను అన్ని పంచాయతీల్లోనూ అనుస రించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డ బ్ల్యూఎస్ ఏఈ తిమ్మరాజు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ పద్మ పాల్గొన్నారు.

నిందితులను అరెస్టు చేయాలి

నింద్ర: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అం బేడ్కర్ విగ్రహంపై దాడి చేసిన నిందితు లను వెంటనే అరెస్టు చేయాలని వైఎస్ఆర్ సీపీ అత్తూరు సచివాలయ కన్వీనర్ ముని రాజ్ అన్నారు. శనివారం గ్రామంలో నాయ కులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీ తంగా ప్రపంచంలోనే అతి పెద్ద ఎత్తున అం బేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే శిలాఫల కాన్ని ధ్వంసం చేయడం దారుణమన్నారు. నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహంపై దాడి అమానుషం


శ్రీరంగరాజపురం: మాట్లాడుతున్న కృపాలక్ష్మి


పుత్తూరు: అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం

శ్రీరంగరాజపురం: విజయవాడ నడి బొడ్డునున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడి అమా నుషమని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైఎస్ఆర్ సీపీ గంగాంధరనెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కృపాలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దాడికి పాల్పడిన దోషులను కూటమి ప్రభుత్వం నేరంగా భావించి తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతకే ఇలాంటి పరిస్థితి వస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని రాష్ట్రంలో లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. ఈ దాడికి పాల్పడిన వారిని ఇంత వరకు అరెస్టు చేయకపో వడం దారుణమన్నారు. రాష్ట్రం, దేశంలోనున్న మేధావులు, దళిత సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలంతా ఏకం కావాల్సిన సమయం వచ్చిం దన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

అంబేడ్కర్ విగ్రహం విధ్వంసం అమానుషం

పుత్తూరు: భారతదేశ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడి హేయమైన చర్య అని మున్సిపల్ చైర్మన్ ఎ.హరి అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పాలాభి షేకం చేశారు. గజమాలలు వేసి, కొవ్వొత్తులు వెలి గించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన కొనసా గుతోందన్నారు. అంబేడ్కర్ విగ్రహం విధ్వంసమే ఇందుకు నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రపూరితంగా చేపట్టిన దుశ్చర్య అని ఆరోపిం చారు. డాక్టర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన రంజక పాలన అందించారని కొనియాడారు. అం దులో భాగంగా విజయవాడలో రూ.404.35 కోట్ల వ్యయంతో 206 అడుగుల ఎత్తుతో సామాజిక న్యాయ మహా శిల్పాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. దీనిని ఏమాత్రం జీర్ణించుకోలేని చంద్రబాబు అధికా రంలోకి రాగానే విధ్వంసానికి పాల్పడ్డారని ఆరోపిం చారు. కూటమి ప్రభుత్వం తీరుతో రాష్ట్ర ప్రతిష్ట దిగ జారిందన్నారు. పోలీసుల సమక్షంలో ఒక పథకం ప్రకారం బోర్డులోని మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి పేరును ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ సంఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల న్నారు. విధ్వంసానికి కారకులైన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంపీపీ మునివేలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు మనోహర్‌రెడ్డి, ఏకాంబరం, మోహన్‌రెడ్డి, ప్రసాద్, శివ, లక్ష్మణమూర్తి, మునిరత్నం, రాజయ్య, కుట్టి, ఉదయ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మహాశిల్పంపై దాడి హేయం

పాలసముద్రం: న్యాయ మహాశిల్పం, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, దళితుల ఆరాధ్య దైవం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడికి పాల్పడి నవారు ఎంతటివారైనా కఠినంగా శిక్షిం చాలని జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి శనివారం పాల సముద్రంలె నిరసన చేపట్టారు. అన్బ లగన్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, అట్ట డుగు వర్గాల తలరాతను మార్చే విధం గా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహో న్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహంపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు. వైఎస్ఆర్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచ మేధావి అయిన అంబేడ్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లు వెచ్చించి విజయవాడ నగరం నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో అత్యంత అద్భుతంగా ప్రతిష్ఠించారన్నారు. అంబేడ్కర్ విగ్రహంపై దాడికి పాల్పడడం క్షమించరాని నేర మన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రశ్నిం చడానికే పార్టీ పెట్టానన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ రిజర్వేషన్‌తో హోం మినిస్టరైన అనిత దాడిపై స్పందించాలన్నారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, మహేష్, అయ్యప్ప, లిల్లీ, అనురేఖ, జీవిత, సీభ, నరసింహరాజు, గోవిందరాజులు, నాయకులు సుబ్రమణ్యారెడ్డి, సుందరరాజు, షణ్ముగరెడ్డి, వరదరాజు, లోకిదాస్ తదితరులు పాల్గొన్నారు.


పుత్తూరు: అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన


పాలసముద్రం: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మాజీ మంత్రి కావడి మొక్కులు చెల్లింపు


కావడితో మాజీ మంత్రి ఆర్కే రోజా

నగరి: ఆడికృత్తి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి ఆర్కే రోజా కావడి మొక్కులు చెల్లిం చుకున్నారు. సాంప్రదాయపద్ధతిలో పసుపుచీర ధరించి సుబ్రహ్మణ్య స్వామి వ్రతమాచరించిన ఆమె పుష్పాలతో అలంకరించిన కావడి ఎత్తారు. రాష్ట్ర సరి హద్దును ఆనుకొని ఉన్న తమిళనాడులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకొని కావడి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకోగా ఆమెను ఆలయ పురోహితులు ఆశీ ర్వదించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మన్ పీజీ నీల మేఘం, కౌన్సిలర్లు బీడీ భాస్కర్, జ్యోతి, బాబు, నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజీలేని పోరాటాలు యూటీఎఫ్‌కే సాధ్యం


యూటీఎఫ్ జెండా ఆవిష్కరణ

విజయపురం: రాజీలేని పోరాటాలు చేయడం యూటీఎఫ్‌కే సాధ్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మణికంఠన్ అన్నారు. శనివారం యూటీఎఫ్ స్వర్ణోత్సవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పుర స్కరించుకొని ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో పతాకావిష్కరణ చేపట్టారు. విశ్రాంత ఉపాధ్యా యులు ఎస్.చంద్రయ్య, దొరస్వామి ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మణికం ఠన్ మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీ నుంచి నేటి వరకు విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్య లపై రాజీలేని సమరశీల పోరాటాలను నిర్వహి స్తున్నామన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గడిచిన 50 ఏళ్లలో విద్యారంగానికి, ఉపాధ్యాయులకు ఎన్నో హక్కులను, సౌకర్యాలను సాధించి పెట్టిన ఘనత ఒక్క యూటీఎఫ్‌కే దక్కుతుందన్నారు. అప్రెంటిస్ విధానం రద్దు, రీ గ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఉపా ధ్యాయ బదిలీలలో పారదర్శకమైన కౌన్సెలింగ్ విధానం, నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన వంటి వాటిని సాధించడంలో యూటీఎఫ్ పాత్ర గణనీయ మైనదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవ డమే ఏకైక లక్ష్యంగా యూటీఎఫ్ చేపట్టిన పోరా టాలు చారిత్రాత్మకమైనవని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు కె.వంశీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రూబన్, మునిచంద్రారెడ్డి, వాసుదేవవర్మ, జనార్దన్, హరిప్రసాద్, మణి, భాగ్యరాజ్, గోపి, పూర్ణ చంద్ర, రామక్రిష్ణ, విజ యకుమార్, సుబ్రమణ్యం, పరంధామన్, కళ్యాణ రామన్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


మాట్లాడుతున్న ఎంపీడీఓ రామనాథరెడ్డి

పాలసముద్రం: గ్రామ పంచాయతీలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని ఎంపీడీఓ రామనాథరెడ్డి తెలి పారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులకు, పంచాయతీల పరిపాలనపై మూడో రోజు శిక్షణ శనివారంతో ముగిసింది. ఎంపీడీఓ రామనాథరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఐక్యతగా ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పరిపాలన బడ్జెట్, పారిశుధ్యం, డంపింగ్‌యార్డ్ నిర్వహణ, పన్నుల వసూళ్లు, పంచాయతీ అభివృద్ధి విషయాలపై అయన అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్త వేరు చేసి చెత్త నుంచి కంపోస్టు తయారు చేసుకుని పంచాయతీకి ఆదాయం పెంచా లన్నారు. వర్షాకాలం ప్రారంభమైందని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టి, చేతి పంపులు, కాలువల వద్ద మురికి తొలగించాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. మలాథియాన్ మందులు పిచికారీ చేయాలని సూచించారు. గ్రామాల్లో వర్షా కాలంలో వీధుల్లో పాములు వచ్చే అవకాశం ఉంచి వీధిలైట్లు వేయాలన్నారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి రమేష్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ సమస్యలు పరిష్కరించండి


స్టేషన్‌మాస్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైల్వే కన్సల్టేటివ్ సభ్యులు

పుత్తూరు: రైల్వేస్టేషన్‌లోని సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ పుత్తూరు పట్టణానికి చెందిన రైల్వే కన్సల్టేటివ్ సభ్యులు స్టేషన్‌మాస్టర్ పంకజ్‌నాయ క్‌కు వినతిపత్రం అందజేశారు. శనివారం రైల్వేస్టేష న్‌లో రైల్వే కన్సల్టేటివ్ సభ్యుల సమావేశం నిర్వహిం చారు. సమావేశంలో స్టేషన్‌లో మరో ప్లాట్‌ఫామ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. చెన్నై నుంచి తిరుత్తణి వరకు నడుస్తున్న లోకల్ ట్రైన్‌ను పుత్తూరు వరకు పొడిగించాలని, ప్రతి శనివారం రేణిగుంట నుంచి బెంగళూరుకు వెళ్లే స్పెషల్ ట్రైన్‌ను పుత్తూరు స్టేషన్‌లో నిలపాలని, స్టేషన్‌లోని రైల్వే బ్రిడ్జి మెట్లపై వర్షం పడకుండా రేకులను అమర్చాలని తీర్మానించారు. ఈ మేరకు వినతిపత్రాన్ని స్టేషన్ మాస్టర్‌కు అందజేశారు. దీనిపై స్టేషన్‌మాస్టర్ మాట్లాడుతూ సమస్యలను ఉన్నతాధికారుల దృ ష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో రైల్వే కన్సల్టేటివ్ సభ్యులు శ్రీధర్‌నాయుడు, కోటకొండ బాబు, సుబ్రమణ్యంరాజు, మధు, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డికి పరామర్శ


రామచంద్రారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవీబీ పేట గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి కొన్నాళ్లుగా అనారో గ్యంతో బాధపడుతున్నారు. సమాచారం అందు కున్న మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారా యణస్వామి ఆర్కేవీబీ పేట గ్రామానికి వెళ్లి పరా మర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ దేవకీలోకనాథరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ తదితరులు ఉన్నారు.

తిరుచ్చిపై శ్రీవారి కటాక్షం

పుత్తూరు: అప్పలాయగుంటలో వెలసిన శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి తిరుచ్చిపై విహరిస్తూ భక్తు లను కటాక్షించారు. శనివారం వేకువ జామున సుప్రభాత సేవతో శ్రీవారిని మేల్కొలిపి, నిత్య కైం కర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణా భరణాలు, సుగంధ పరిమళభరిత పుష్పమాలిక లతో సుందరంగా అలంకరించి ఊయలలో కొలువు దీర్చారు. భక్తి కీర్తనల నడుమ శ్రీవారి ఊంజల్ సేవ కన్నుల పండుగగా సాగింది. అనం తరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారు ఉభయ దేవేరులతో కలిసి తిరుచ్చి వాహనంపై కొలువు దీరారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో గ్రామోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు కొబ్బ రికాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పిం చి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తులను కటాక్షించి ఆలయం చేరుకొన్న స్వామి అమ్మవార్లకు మంగళ హారతులిచ్చి పవళింపు సేవ నిర్వహించారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం


మాట్లాడుతున్న గిరిప్రసాద్‌రెడ్డి

పుత్తూరు: ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్‌టీయూ ధ్యేయమని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పీఆర్ టీయూ తిరుపతి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వ హించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై చిత్తశుద్ధితో పని చేసినప్పుడే పరిష్క రించగలమన్నారు. ప్రభుత్వంతో ఘర్షణ వాతావర ణంలో కాకుండా సామరస్య ధోరణితో లబ్ధి చేకూ ర్చుకోవడానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు తెలిపిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమం లో చిత్తూరు, తిరుపతి జిల్లాల నాయకులు ప్రకాష్ రెడ్డి, కణ్ణన్, రవియాదవ్, గురుమూర్తి, వెంకటర మణ, రమేష్‌యాదవ్, నరేంద్రరెడ్డి, శంకర్, సుబ్బ రాయులు, జీవ, రమేష్, నరేష్, ప్రసాద్, జానకిరా మన్, వేణుగోపాల్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

జిల్లా నూతన కార్యవర్గం

పీఆర్‌టీయూ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సదాశివన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుకారాంను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఎన్నికల అబ్జర్వర్‌గా సీనియర్ హెచ్ఎం చం గల్రాజు, ఎన్నికల అధికారిగా కణ్ణన్ వ్యవహరించారు.

కుష్టు వ్యాధి బాధితులు ఆందోళన చెందొద్దు

పాలసముద్రం: కుష్టు వ్యాధి బాధితులు ఆందోళన పడవద్దని పీహెచ్‌సీ వైద్యాధికారి మోహన్‌క్రిష్ణ తెలిపారు. శనివారం గంగమాంబపురం, తిరుమ లరాజుపురం, మిద్దినత్తం గ్రామాల్లో తమ సిబ్బం దితో పర్యటించారు. చర్మంపై ఉన్న స్పర్శలేని మచ్చలను పరిశీలించారు. డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో కుష్టు వ్యాధిగ్రస్తులను సమాజంలో చిన్నచూపు చూడకుండా అదరించాలన్నారు. బహుళ ఔషధాలను వినియోగించి వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో వ్యాధి నివారణ మం దులు లభిస్తాయని తెలిపారు. స్పర్శలేని మచ్చలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ అస్పత్రిలో డాక్టర్ వద్దకు వెళ్లి పరీక్ష చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మురళి, సుశీల, ఏఎన్ఎం, ఆశా మది పాల్గొన్నారు.

డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకోండి


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

శ్రీరంగరాజపురం: ఆసక్తి గల రైతులు ప్రభుత్వం అందించే డ్రిప్ పరికాల కోసం దరఖాస్తు చేసు కోవాలని జిల్లా సూక్ష్మబిందు సేద్యం ఏపీడీ ఫజు లూన్ బేగం అన్నారు. ఈ సందర్భంగా మండలం లోని రైతులతో మాట్లాడుతూ బిందు, తుంపర సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ పంటలను సాగు చేసుకోవచ్చన్నారు. బిందు సేద్యం పరికరాల కోసం అర్హులైన చిన్న, సన్నకారు రైతులు మండలం లోని రైతుసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవా లన్నారు. 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులకు ప్రభుత్వం 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందిస్తుందన్నారు. ఐదు ఎకరాల కంటే ఎక్కువగా ఉన్న రైతులకు 70 శాతం రాయితీ అందిస్తామ న్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎం ఐఏఓ సతీష్, ఉద్యా సహాయకుడు ఢిల్లీప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా మురుగన్‌కు కావళ్లు


కావళ్లు తీసుకొస్తున్న చిన్నారులు

శ్రీరంగరాజపురం: మండలంలోని అన్ని తయ్యూరు, పెరుమాళ్‌రెడ్డిగారి ఇండ్లు గ్రామాల్లో శనివారం ఘనంగా ఆడికృత్తిక కావళ్లు ఘనంగా ఎత్తారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని గ్రామాల్లో ఉదయం కావళ్లను నీటితో శుభ్రం చేసి, మధ్యాహ్నం పువ్వులు, పసుపు, కుంకుమ, చంద నం, పన్నీరు నీళ్లతో శుద్ధి చేశారు. వివిధ పుష్పా లతో అలంకరించి పూజగదిలో ఉంచి కర్పూరం వెలిగించి, కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చు కున్నారు. సాయంత్రం పంబ వాయిద్యాలతో ప్రతి ఇంటి నుంచి పసుపు నీళ్లు, పసుపు దుస్తులు ధరిం చి కావళ్లను వరుస క్రమంలో మురుగన్ పాటలు పాడుతూ, నృత్యం చేస్తూ ఉత్సాహంగా కావళ్ల ఎత్తారు. అనంతరం తిరుత్తణి, ఎట్టేరి, కార్వేటినగ రం, వల్లీమలై తదితర ఆలయాలకు తరలివెళ్లారు.


సిమెంట్ రోడ్డుపై నిలిచి ఉన్న వర్షపు నీరు

మురుగు కాలువ ఏర్పాటు చేయండి

విజయపురం: మండలంలోని కేవీశ్రీరామ పురం గ్రామంలో మురుగు కాలువ నిర్మిం చాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మురుగు కాలువ లేకపోవడంతో స్థానిక ప్రజలు వాడే నీళ్లు, వర్షపు నీరు రోడ్డుపై నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా అధికారులు మురుగు కాలువ నిర్మించాలని కోరుతున్నారు.

కుంభాభిషేకంలో స్కౌట్ సేవలు


సేవలందిస్తున్న స్కౌట్ అండ్ గైడ్స్ సభ్యులు

పుత్తూరు: వడమాలపేట మండలం ఓబీఆర్ కం డ్రిగ గ్రామంలోని ఉమామహేశ్వరి దివ్యక్షేత్రంలో శనివారం శ్రీజ్ఞానప్రసూనాంబిక దేవి, శ్రీషిర్డి సాయిబాబా కుంభాభిషేక ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వడమాలపేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన స్కౌట్ అండ్ గైడ్స్ సభ్యులు 64 మంది సేవలందించారు. కార్యక్రమం లో స్కౌట్ మాస్టర్లు చంద్రశేఖర్‌రాజు, వేలాయుధం , గైడ్ కెప్టెన్ జయప్రద తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

నగరి: మున్సిపల్ పరిధిలోని చింతలపట్టెడలో నిర్వ హిస్తున్న ద్రౌపదమ్మ తిరనాళ్లలో భాగంగా శని వారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామిని పట్టు వ స్త్రాలు, పుష్పాలు, ఆభరణాలతో అలంకరించి రథంపై వీధుల్లో ఊరేగించారు. ఊరేగింపుగా విచ్చే సిన స్వామి, అమ్మవార్లను భక్తులు దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చారు. ఊరేగింపు అనంతరం స్వామి, అమ్మవా ర్లను వాహన మండపం వద్దకు చేర్చారు. రథోత్స వాన్ని ఆద్యంతం ఉత్సవ నిర్వాహకుడు నటరాజన్ పర్యవేక్షించారు. రాత్రి ఆలయం వద్ద సంగీత విభావరి నిర్వహించగా గ్రామస్తులు అధిక సం ఖ్యలో హాజరై వీక్షించారు.

కొత్తచట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ఎస్పీ వీఎన్ మణికంఠ చందోలు


శ్రీరంగరాజపురం: జిల్లా ఎస్పీ మణికంఠకు ఫిర్యాదు చేస్తున్న బాధితుడు కృష్ణయ్య

కార్వేటినగరం: కొత్తచట్టాలపై ప్రజలకు అవగా హన కల్పించి, నేరాలు జరగకుండా చూడాలని చిత్తూరు జిల్లా ఎస్పీ వీఎన్ మణికంఠ చందోలు అన్నారు. శనివారం కార్వేటినగరం పోలీస్ స్టేష న్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొత్తచట్టాలపై మహిళా పోలీసుల ద్వారా కళాశాలల్లో విద్యార్థులకు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. మైనర్ బాలికలపై జరిగే అఘాయి త్యాలు, మోసగించడం, వేధించడంపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని సూచిం చారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కలి ్పంచి, నేరాలు జరగకుండా చూడాలన్నారు. సర్కిల్ పరిధిలోని క్రైమ్ రేటును తగ్గించాలని, ప్రజలతో స్నేహభావంతో మెలుగుతూ సమస్యలను పరిష్క రించాలని ఆదేశించారు. ఈ క్రమంలో పోలీస్ స్టేష న్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెం ట సీఐ హనుమంతప్ప, ఏఎస్ఐ మునికృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.


కార్వేటినగరంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

శ్రీరంగరాజపురం: శ్రీరంగరాజపురం పోలీస్‌స్టేష న్‌ను జిల్లా ఎస్పీ మణికంఠ ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. పోలీసు స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సైబర్ కాల్స్, నేరాలపై ప్రజలు అప్రమత్తం గా ఉండాలన్నారు. సరిహద్దు రాష్ట్రంగా తమిళనాడు ఉండడంతో ఎర్రచందనం, రేషన్ బియ్యం, కలప తదితరాలు అక్రమంగా తరలిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో నిఘా ఉంచి అక్రమాలను అరికట్టలని సూచిం చారు. సారా తయారీపై ప్రత్యేక నిఘా ఉంచాల న్నారు. గ్రామాల్లో ప్రజలకు సైబర్ నేరాలపై అవ గాహన కల్పించాలన్నారు. అనంతరం జీఎంఆర్ పురం వడ్డిండ్లు గ్రామానికి చెందిన కృష్ణయ్య జిల్లా ఎస్పీ మణికంఠతో మాట్లాడుతూ రాజకీయ కక్ష లతో తనపై దాడి చేసి, తన వాహనాన్ని ధ్వంసం చేశారని, సంబంధిత విషయంపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. స్పం దించిన ఎస్పీ వెంటనే దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి రెండు రోజుల్లో తనకు నివేదిక సమరి ్పంచాలని పోలీసులకు సూచించారు. వీరితోపాటు కార్వేటినగరం సీఐ హనుమంతు, ఎస్ఐ రాజాకుళా యప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.